నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

అనాథ బాలుడికి ఆర్థిక సాయం



బాలుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామారెడ్డి

అనాథ బాలుడికి స్థానిక ఎంపీటీసీ ఉమాదేవి దత్తాద్రి ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. మండలంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన సూరంపల్లి శ్రీనివాస్ ఇటీవల వ్యక్తిగత గొడవలతో ఆత్మహత్య చేసుకోగా, భార్య అంతకంటే మూడు నెలల ముందే అనారోగ్యంతో మృతి చెందగా కుమారుడు సాత్విక్ అనాథగా, నానమ్మ వద్ద ఉంటూ ఆరవ తరగతి చదువుతున్నాడు. బాలుడి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా ఉన్నాయని తెలుసుకొని స్థానిక ఎంపిటిసి ఉమాదేవి దత్తాద్రి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని పెద్దఎక్లారా హనుమాన్ మందిర దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన పాలక మండలి శనివారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ఆలయానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన కమిటీని నియమించింది. నూతన కమిటీ చేత దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్స్పెక్టర్ అధికారి కమలాబాయి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ చైర్మన్‌గా హనుమంతప్ప ఎన్నికైనట్లు ఆయనతోపాటు పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మండల యూత్ అధ్యక్షులు సుధాకర్ పటేల్, మున్నూరు కాపు సంఘం మద్నూర్ గ్రామ అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్, మాజీ సింగిల్విండో చైర్మన్ పండితరావు పటేల్, డోంగ్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేషాంక్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్ హామీలు.. మునాళ్ల ముచ్చటే

- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

ఎమ్మెల్యేకు ఐదు కోట్ల నిధులు ఖర్చు చేయడానికి నియోజకవర్గానికి అవకాశం ఉంటుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల 500 కోట్లు నియోజకవర్గానికి ఇప్పటివరకు నిధులు మంజూరు చేశారని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే అభివృద్ధి రెండింతలు అవుతుందని పేర్కొన్నారు. ఈమధ్య కర్ణాటకలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మూనాళ్ల ముచ్చటగా మిగిలాయని, బెంగళూరులో కరెంటు కోత, బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఏ రకంగా ఉందో అందరికీ తెలుసని అన్నారు. దేశంలోని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. మొదటిగా గ్రామంలో కురుమ సంఘ భవనానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో రెండు అదనపు గదుల నిర్మాణం ప్రారంభించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు పరిశీలించి అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో పదవ తరగతి వరకు పర్మిషన్ ఉన్నప్పటికీ తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు , నిధులకు కొరత లేకుండా పాఠశాలకు సౌకర్యాలు కలిగిస్తున్నామని వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని గ్రామస్తులకు తెలిపారు. సుంకిని గ్రామంలోని నూతన కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలు లేఔట్ చేసి పేదలకు గృహ అవసరాల నిమిత్తం అర్హులైన వారికి పంచి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరావు, ఎంపీపీ సునీత శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శంకర్ పటేల్, వైస్ ఎంపీపీ బాల్ రాజ్, జెడ్పిటిసి కోఆప్షన్ సిరాజ్, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, ఆర్డీవో రాజా గౌడ్, ఏసిపి కిరణ్ కుమార్, ఎంపీటీసీ సాయిలు, ఏవో బి శ్రీనివాసరావు, హౌసింగ్ డిఇ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు షాజీ, కిష్ణరావు దేశ్పాండే , తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల డిమాండ్లు పరిష్కరించకపోతే

వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్తాం

- సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశాల, మధ్యాహ్న భోజన కార్మికుల మానవహారం





నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు.. మానవహారంతో నిలిచిన వాహనాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తమ డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్కీం వర్కర్లు సమ్మె బాట పట్టినా ప్రభుత్వంపట్టనట్టు ఉండటం సరికాదని, ప్రభుత్వ వైఖరి ఇదే విధంగా ఉంటే.. వచ్చే ఎన్నికల్లో ఓడగొడతాం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. గత 20 రోజులుగా అంగన్వాడీ టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్, 6 రోజులు గా ఆశా వర్కర్లు, 3 రోజు నుండి మధ్యాహ్నం భోజనం కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని, సమ్మె లలో పెట్టిన డిమాండ్ల పరిష్కారం పై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని లేకుంటే ఎన్నికల్లో బొంద పెడతామని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం స్పందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అంగన్వాడీ,ఆశా,మధ్యాహ్న భోజనం పథకాలలో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, గౌరవ వేతనం ఇస్తూ, కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని, పని గంటలు అమలు కావడం లేదని మండిపడ్డారు. పని భారం పెంచుతూ అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారని, ఆయా శాఖలకు సంబంధం లేని పనులను అప్పగిస్తున్నారని అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా, ప్రమాద బీమా సౌకర్యం లేకుండా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేకుండా పని చేస్తున్నారని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం సౌకర్యాల కల్పన గురించి మాట్లాడకుండా, ఈ స్కీం వర్కర్ల పై పచ్చి అబద్ధాలను మంత్రులు ఆడుతున్నారని అన్నారు. కరోనా వంటి ప్రకృతి విపత్తు వచ్చిన సందర్భం లో ప్రజల ప్రాణాలు కాపాడడం లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. కరోనా వారియర్స్ అనే పేరు తప్ప ప్రభుత్వం నుండి ఏమి గుర్తింపు లేదని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పట్ల అత్యంత బాధ్యత గా వ్యాహరిస్తున్నరని, ప్రభుత్వానికి చెందిన ప్రతి సర్వే ని చేయడం తో పాటు,కేంద్ర స్థాయిలో అనేక అవార్డులు రావడానికి స్కీం వర్కర్లు కృషి ఎనలేనిదని అన్నారు. స్కీం వర్కర్లు సేవలు పొందుతున్న లబ్ధిదారులంతా స్కీం వర్కర్లు వెంటే సమ్మెలో నిలబడ్డారని, వీరి మద్దతు పూర్తి స్థాయిలో ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కీం వర్కర్లు రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల సమ్మె ని మరింత ఉధృతం చేస్తామని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, వాణి జరీనా విజయ హైమావతి, అనీష్ ఆశ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, రేవతి, రాధా, లలిత, శోభా భారతి వహీదా, మధ్యాహ్న భోజనం జిల్లా నాయకులు చామంతి లక్ష్మి సుజాత సుమలత గంగాధర్ లక్ష్మీ గంగమ్మ లు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ ఇండ్లు అందజేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు కోసం ఎంపిక చేసిన జాబితా సక్రమంగా లేదని, అనర్హులకు సైతం కేటాయించారని, ఆ లిస్టును మార్చి అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు దక్కేలా చూడాలని బీఎల్పీ నాయకులు డిమాండ్ చేశారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో రామేశ్వరపల్లిలో శనివారం ఆందోళన చేపట్టారు. బిఎల్పి రాష్ట్ర నాయకులు ముద్రకొల్ల ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ మాట్లాడారు. రామేశ్వర్ పల్లి పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్‌లో పంపిణీలో గత మూడు రోజులుగా తహసిల్దార్ కార్యాలయం నుండి కామారెడ్డి మండల గిర్దవరి నవీన్ కుమార్ ఆర్ఐ కామారెడ్డి పట్టణానికి చెందిన ఇంట్లో ఉన్న వాళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవాళ్ళకు రిటైర్మెంట్ ఉద్యోగస్తులకు టిఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు డబుల్ బెడ్ రూమ్లో కేటాయించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న దేవునిపల్లి ఎస్సై రాజు పోలీస్ బృందంతో వారిని సముదాయించారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కార్యక్రమంలో బి ఎల్ పి జిల్లా నాయకులు గంగ మణి, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు గాంధారిలో శ్రమదానం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో నేడు (ఆదివారం) ఉదయం 10 గంటలకు శ్రమదానం చేపట్టనున్నామని, గ్రామస్తులందరూ తప్పకుండా ముఖ్యంగా యువత ఒక గంట సమయం కేటాయించి పరిశుభ్రతకు కృషి చేయాలని సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఉచిత ఫీజియోథెరపీ పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని దివ్యాంగుల కేంద్రంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ వైద్యులు నవీన్ పక్షవాతం, అంగవైకల్యం, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి ఫిజియోథెరపీ నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఎన్.హెచ్.సి కేంద్రం టీచర్, తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం



మెట్లబావిని సందర్శిస్తున్న ఇన్ఫోసిస్ బృందం



గ్రామస్తులతో ఇన్ఫోసిస్ బృందం

నవతెలంగాణ-లింగంపేట్

దశలవారీగా చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నామని ఫౌండర్ ఆఫ్ ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ అన్నారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న గారి భాయ్ మెట్ల బాయిని ఇన్ఫోసిస్ బృందం సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెట్ల బావి 17-18వ శతాబ్దంలో నిర్మాణం చేపట్టినట్టు ఆమె తెలిపారు. ఈ మెట్ల బావి నిర్మాణం పాపన్నపేట సంస్థాన దిశలు నిర్మాణం చేపట్టినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. గతంలో ఈ ప్రాంతమంతా హైదరాబాదు నిజాం ప్రభు పాలన కిందికి వస్తుందన్నారు. నిజాం వ్యాపారాలు ప్రభువును పర్యటకులు వ్యాపార నిమిత్తం హైదరాబాద్ నుంచి నాగపూర్ మీదుగా ఔరంగాబాద్ వరకు దారి గుండా వెళ్లే వారన్నారు. ఆ కాలంలో రోడ్డు ఇరువైపులా సేద తీర్చుకోవడానికి మర్రి చెట్లు నాటారని, ఇరువైపులా దాహం తీర్చుకోవడానికి విశ్రాంతి తీసుకోవడానికి బావులు తవకం చేపట్టినట్టు తెలిపారు. ఆ కాలంలో నిర్మాణం చేపట్టిన మెట్ల బావి మోటబావి లాగా తాగునీరు సాగునీరు అవసరమైనట్లు ఉపయోగ పడేలా నిర్మాణం చేపట్టారని వెల్లడించారు. మోటబావి లో నుండి నీటిని గుర్రాలు ఏనుగులు ఎద్దులతో నీటిని పైకి తోడే వారన్నారు. దక్షిణ భారతదేశంలో అధికంగా మెట్ల బావులు ఉన్నాయన్నారు. కాకతీయ కాలం నుంచి బావులు చెరువులు గొలుసు కట్టు చెరువులు వారి పూర్వకాలం నుంచి నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ కన్జర్వేషన్ ప్రేమ్ హెరిటేజ్ మెంబర్ వాత్సల్య నీరాజ్ అఖిల్ వికాస్ 40 మంది బృందం సభ్యులు తోపాటు గ్రామ సర్పంచ్ బొల్లు లావణ్య ఎంపీపీ గరీబునిస నయీం, ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, బీపీఎం రమేష్ బాబు, కార్యదర్శి శ్రావణ్ కుమార్, ముధం సాయిలు, సీసీలు గంగరాజు, శ్రావణ్, మహిళా సంఘాల అధ్యక్షులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం.. ఇంటి భోజనమే

- సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు
- పాలకుల తీరుతో.. విద్యార్థులకు ఇక్కట్లు

నవతెలంగాణ-బోధన్



తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గత వారం రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెకు వెళ్లడంతో పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. దాంతో విద్యార్థులు ఇంటి నుంచే భోజనం, తాగునీరు తెచ్చుకుంటున్నారు. హాస్టళ్లలో విద్యార్థులు హాస్టల్ కు వెళ్లి భోజనం చేయవలసిన పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మెతో పిల్లలకు రాగిజావ కూడా సక్రమంగా అందడం లేదు. ఇదీలా ఉంటే దసరా నుంచి విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం , మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెతో మధ్యాహ్న భోజనమే అందించని సర్కారు, విద్యార్థులకు అల్పహారం ఏవిధంగా అందించి న్యాయం చేస్తుందోనని మధ్యాహ్న భోజన కార్మికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. పాలకుల తీరుతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం శాంతియుత సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్, ఐపిఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని సమస్య పరిష్కారం అయ్యేవరకు శాంతియుత సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మహాగర్జనకు తరలిన లాబానా లంబాడీలు

నవతెలంగాణ-గాంధారి

లబాన్ లంబాడి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డిలో నిర్వహించిన లబాన్ లంబాడి మహాగర్జన సమావేశానికి ప్రభుత్వం పోలీసులు ఎన్ని అడ్డంకులు సూచించినా తండాలను నిర్బంధించిన వీటన్నింటిని తప్పించుకుని కామారెడ్డిలో నిర్వహించిన మహాగర్జన సభకు గాంధారి మండలం నుంచి లాబాన్ లంబాడి చెందిన వర్గీయులు గాంధారి మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

బెదిరింపులకు భయపడేది లేదు

- కామారెడ్డిలో ఐకేపీ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీ
- సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదు : సీఐటీయూ

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)/వర్ని/రామారెడ్డి

సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపై ఉన్నతాధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి బెదిరింపులకు భయపడేది లేదని, సమ్మెను విచ్చిన్నం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలోని ఐకేపీ ఆఫీస్‌ను సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు శనివారం ముట్టడించారు. ఆఫీసులో ఆర్పీలు మా పొట్ట కొట్టే పని చేస్తే బాగుండదని అలాగే అధికారుల వేధింపులు మానుకోవాలని లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో ఐకెపి, ఆర్పిలను సిబ్బందిని బలవంతంగా పనిచేయించద్దని అన్నారు. ఆయాల పొట్టకొటే పని మేము చేయమని మా సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ఆర్పీలకు అదనపు పనులు చెప్పమని మాట ఇవ్వడంతో అంగన్‌వాడీ ఆయాలు వెనుతిరిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ, ఆయాల పట్ల సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కందారపు రాజనర్సు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్పన సురేఖ, రాజేశ్వరి, యాదమ్మ, లలిత సర్వస్వతి, బాగ్యా, సుకన్య సురేఖ, సుజాత, వనమల తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో ఐకేపీ కార్యాలయంలో అంగన్‌వాడీలతో బైటాయించి మాట్లాడుతున్న చంద్రశేఖర్..



వర్నిలో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

అంగన్‌వాడీలను బెదిరిస్తే ఊరుకోబోం

వర్ని : అంగన్‌వాడి టీచర్లలు గత 18 రోజుల పాటు చేస్తున్న సమ్మె చేస్తుంటే వారి డిమాండ్‌లు పరిష్కరించకుండానే సమ్మె విరమించాలని ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు చేస్తుందని అంగన్‌వాడీలను బెదిరిస్తే ఊరుకోబోం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేశ్‌బాబు అన్నారు. వర్నిలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడి టీచర్స్ వారి డిమాండ్లను అమలు చేయాలని సమ్మె చేస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తామని మంత్రి సత్యవతి రాతోడ్ అనటం బాధాకరం అని అన్నారు. స్థానిక అధికారులు కూడా అంగన్ వాడి సెంటర్ తాలాలు పగుల గొట్టి వారే ఇతర ఉద్యోగుల ద్వారా పని చేయించటం ప్రభుత్వం కుట్ర కనబడుతుందని అన్నారు. ఎన్ని విధాలా ఇబ్బందులకు గురి చేసినా వారికి అండగా సిఐటియు ఉంటుందని అన్నారు. టీచర్స్ కూడా ఎవరికి భయపడే అవసరం లేదని ధీమా ఇచ్చారు. వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, 26 వేల వేతనం, ఆయాలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ టీచర్స్ సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంగన్‌వాడి టీచర్స్ సమ్మెకు మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకొని చర్చలకు పిలవాలని మండల అధ్యక్షులు సురేష్ బాబు అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగప్రసాద్, శనిగరం కిసాన్, రెడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మొండి వైఖరిని వీడేలా చూడు దేవుడా

రామారెడ్డి : ప్రభుత్వ మొండి వైఖరిని వీడేలా చూడాలని అంగన్వాడీలు శనివారం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో హెలికాప్టర్ చక్కర్లు





నగరంలో చక్కర్లు కొట్టిన హెలికాప్టర్‌ను ఆసక్తిగా చూస్తున్న పిల్లలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంతో నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. నిజామాబాద్ జిల్లాకు ఈనెల 3న ప్రధానమంత్రి విచ్చేయుచున్న సందర్భంగా, అధికారులు ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. హెలిప్యాడ్‌ను హెలికాప్టర్‌తో ట్రాయల్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు హెలికాప్టర్‌ను ఆశ్చర్యంగా తరగతి గదిలో నుంచి గది కిటికీలో నుంచి బయటకు తొంగి చూస్తున్నారు.

న్యూ ఎంటర్ ప్రైజెస్ పథకం కింద టెంట్ హౌస్‌లకు రుణాలు

● సెర్ప్ ఏపీఎం కుంట గంగారెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సెర్ప్ ఐకెపి ద్వారా మహిళా సంఘం సభ్యులు నూతనంగా టెంట్ హౌస్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి న్యూ ఎంటర్ ప్రైజెస్ పథకం కింద రుణం అందించనున్నట్లు కమ్మర్‌పల్లి మండల ఏపీఎం కుంట గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నస్థాయి టెంట్‌హౌస్ కొరకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాల్లో ఏర్పాటు చేసే టెంట్ హౌస్ కొరకు రూ.8లక్షలు రుణంగా అందించనున్నట్లు వెల్లడించారు. ఈ రుణాలను బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, మండల సమాఖ్య సామాజిక పెట్టుబడి నిధి పథకాల కింద సభ్యురాలికి అందజేయనున్నట్టు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన మహిళలు స్థానిక ఐకెపి సిబ్బంది ద్వారా సంప్రదించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌కి సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్


మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ఈ నెల 3న చలో ఇందూరు విశ్వ గురువు నరేంద్ర మోడీ సభ విజయవంతం కోసం నిజామాబాద్ రూరల్ ఇంచార్జీగా వచ్చిన పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినేష్ అన్న ప్రత్యేకంగా సన్మానించారు. ఆ తర్వాత మండలాధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు, పదాధికారులు, బూత్‌స్థాయి కార్యకర్తలను బలోపేతం చేసి మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన



భిక్షాటన చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎ.విటల్‌గౌడ్ ఆధ్వర్యంలో కోటగిరి బస్టాండులో వ్యాపారస్తులు వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. పేద విద్యార్థులకు వంటచేసి కడుపునిండా భోజనం పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో 100 హాజరుశాతాన్ని పెంచడానికి చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయిలు చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు. గత నాలుగు నెలలుగా బిల్లులు చెల్లించకుండా 2022 ఏప్రిల్ నెలలో అసెంబ్లీ సాక్షిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కనీస వేతనాలు మూడు వేలు రూపాయలు చెల్లిస్తానని చెప్పి ఇప్పటివరకు చెల్లించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అప్పులు చేసి మరీ పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టామని, కనీసం మధ్యాహ్న భోజన కార్మికులపైన మానవత్వం చూపలేని కేసీఆర్ ప్రభుత్వ పాఠశాల చదువుతున్న పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని లేకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు భూమయ్య, నాయకురాలు పుష్ప, సావిత్రి ఉష, రమణమ్మ, పద్మ, టి.అనిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు వర్గ పోరాట చైతన్యంతో పోరాడాలి


మాట్లాడుతున్న డి.రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

భారత్ దేశంలో శ్రామికవర్గ ప్రజలను పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థ నిర్మూలనకు వర్గ పోరాట చైతన్యంతో పోరాడాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ పిలుపునిచ్చారు. కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రామాలలో, డివిజన్, జిల్లా కేంద్రాలలో ప్రచారాన్ని చేపట్టాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం పట్టణంలోని తాలూకా రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో ప్రచార సభను పార్టీ బోధన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ మాట్లాడుతూ.. భారతదేశంలో కుల వ్యవస్థకు అంటరానితనానికి వ్యతిరేకంగా 150 ఏండ్ల క్రితమే పోరాడిన జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు దేశంలో గొప్ప సాంఘిక సంస్కర్తలు అని, ఆనాటి కరుడుగట్టిన మనువాద వ్యవస్థలో ధైర్యంగా నిలబడి పోరాటం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. పైగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చి సాంఘిక వివక్ష, దురాచారాలను వ్యతిరేకించడం ముఖ్య సామాజిక పరిణామమని, దానికోసం సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి కృషి చేయడం అభినందనీయమైనదన్నారు. అలాగే బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. మన దేశంలోని కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజల మధ్య కుల మత భేదాలను సృష్టించి విద్వేషాలు ఉన్మాదాలను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. అయితే ఈ సమయంలో కుల వివక్ష, అంటరానితనం కుల వ్యవస్థ అస్తిత్వం పేరుతో ఏ కులానికాకులం సమీకరించబడితే సరిపోదని, అది కుల వ్యవస్థను మరింత స్థిరీకరిస్తుందని, ఎవరికి వారు కాకుండా సమిష్టిగా అందరూ ఒక్కటై కుల వ్యవస్థ నిర్మూలనకు వర్గ పోరాట చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్ అధ్యక్షత వహించగా బి.నాగమణి, బీపాషా బేగం, సుల్తాన్ సాయిలు మాట్లాడారు. కార్యక్రమంలో సి.హెచ్.గంగారం, లక్ష్మీబాయి, ఎస్.శంకర్, కృష్ణ, మైబూబ్, పోశెట్టి, నసీర్, గంగాధర్, ఖాజా, మారుతి ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒడ్డెర సంఘాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని రాంచంద్రపల్లి గ్రామ శివారులోని ఒడ్డెర కుల సంఘం భవనాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే ఎ.జీవన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. సుమారు రూ.30లక్షలతో నూతన భవనాన్ని నిర్మించినట్లు వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇ.సాయిలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఒడ్డెర కుల సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కనీస పుస్తకాలు లేవు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీలోని గ్రంథాలయంలో కనీస పుస్తకాలు లేని దౌర్భాగ్యం నెలకొందని, సెట్‌కు సంబంధించిన పుస్తకాలు, నెలవారీ మ్యాగజీన్స్ కూడా ఏమీ లేవని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీలో లైబ్రేరియన్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ యూనివర్సిటీ అధ్యక్షులు కే.శ్రీశైలం మాట్లాడుతూ.. కాంపిటేటివ్ పుస్తకాలు అవసరం ఉన్నా అందుబాటులో లేవని, పలుసార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోకపోవడం లేదని వాపోయారు. యూనివర్సిటీలోని గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు విద్యార్థులు అడిగేదాకా ఎందుకు తెప్పించడం లేదని ప్రశ్నించారు. స్వయం ప్రతిపత్తి ఉన్న విశ్వవిద్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగడం సిగ్గుచేటని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి, విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి పెట్టే కుట్రపన్నుతున్నారని విమర్శించారు. అన్ని రకాల కాంపిటీటివ్, అకాడమిక్ పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, పరిశుభ్రమైన తాగునీరు, హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం, మెరుగైన సౌకర్యాలతో కూడిన వసతి గృహాలు కల్పించాలని, విద్యార్థులకు అవసరమున్న పుస్తకాలన్నీ తెప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి సాగర్ నాయక్, కార్యదర్శి రాజేందర్, రాము, పవన్, సందీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

పారితోషికం వద్దు.. కనీస వేతనం కావాలి

● ఆరోరోజుకు ఆశావర్కర్ల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం


మాక్లూర్ మండల కేంద్రంలో మానవహారం..



కమ్మర్‌పల్లి : నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

తమకు పారితోషికం వద్దని, కనీస వేతనం ఇవ్వాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. శనివారం ఆశావర్కర్ల నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు తమ నిరసన వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశాల మానవహారం

కమ్మర్‌పల్లి : తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న ఆశాల సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు 63వ నంబర్ జాతీయ రహదారి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు రెండు దశాబ్దాలుగా ఆశావర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు చెల్లించి పబ్బం గడుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. సీనియర్ ఆశావర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి, ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొండ గంగాధర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రెంజల్ : ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆరవ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ.18 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని, ఆశలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకురావడం గగనం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లావణ్య, సరిత, రేఖ, భాగ్య, సువర్ణ, కవిత, పావని గంగామణి తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఆశా కార్యకర్తల మానవహారం

కోటగిరి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 6వ రోజుకు చేరటంతో సమ్మెలో భాగంగా ఆశాకార్యకర్తలు మానవహారం నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం 18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, సీనియర్ ఆశావ ర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు సుజాత, అనురాధ, రేష్మా, స్వప్న, పంచశీల, కళావతి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎడపల్లి మండల ఆశావర్కర్లు పూలమాలవేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల ఎడపల్లి మండల అధ్యక్షురాలు పంచశీల విజయ, స్వరూప, కుంట అనిత, అబ్బవ్వ, సవిత, అనసూయ, ఆయా గ్రామాల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అశాల ఆందోళన.. వినతిపత్రం అందజేత..

డిచ్‌పల్లి : తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని, న్యాయమైన డిమాండ్లను నేరవేర్చే విధంగా చూడాలని సిఐటియు కమిటీ పిలుపులో భాగంగా ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తహసీల్దార్ వెంకట్రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి పట్టదా..?

భీంగల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్ మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెకు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల గోవర్దన్‌తో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లు ఆయాలతో, ఆశావర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని, కానీ వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు గత 20 రోజులుగా, ఆశావర్కర్లు 6 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం వింత పోగడతో ఇవేవీ పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. కనుక ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు పర్మినెంట్ చేసి, అంగన్వాడి టీచర్లకు నెలకు రూ.26వేలు, ఆయాకు నెలకు రూ.18వేలు వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ.10లక్షలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ఆశావర్కర్లకు నెలకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా ఐదులక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భీంగల్ మండలం అంగన్వాడీ టీచర్లు ప్రమీల, లక్ష్మి, ఆశావర్కర్లు గంగలక్ష్మి, అనురాధ, పుష్ప, సంగీత తదితరులు పాల్గొన్నారు.

కండ్లు మూసుకున్న ప్రభుత్వం

● 20వ రోజుకు అంగన్‌వాడీ, ఆయాల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం


నవీపేట్‌లో కండ్లు మూసుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నవీపేట్ : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల కండ్లు మూసుకొని ప్రవర్తిస్తుందని నాయక్‌వాడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు 20 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చేతులతో కండ్లు మూసుకొని శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వానికి అంగన్వాడీల ఉసురు తగిలిందని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకుంటే కెసిఆర్ ప్రభుత్వానికి సైతం అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకురాలు సుజాత, శకుంతల, ప్రసన్న, కళావతి, వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల భిక్షాటన..

కమ్మర్‌పల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్వాడీ ఉద్యోగులు బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు బాలమణి, శోభ, పద్మ, సువర్ణ, అంజనీ దేవి, మంజుల రాణి, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 20వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందర నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు పలువురు ప్రముఖులు మద్దతు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షురాలు వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ చెబుతున్నది ఒకటి, చేస్తున్నది మరొకటని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు, ఉన్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా రూ.5లక్షల రూపాయల ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా మరోవైపు ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె శనివారం 6వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు వసంత, అమీనా బేగం, మేఘన, వాణి, జ్యోతి, వరలక్ష్మి, పద్మ, సరితా, భాగ్యలక్ష్మి, ఆశావర్కర్లు ఉమాదేవి, వనిత, అమృత, తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కార్యాలయం ముట్టడి

మోర్తాడ్ : అంగన్వాడి సెంటర్లలో ఐకెపి సీఏలు విధులు నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంగన్వాడి సిబ్బంది శనివారం ఐకెపి కార్యాలయం ముట్టడించారు. తమ డిమాండ్ల సాధన కోసం 20 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం పక్షపాత వైఖరి వహిస్తుందని తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న సమయంలో ఐకేపీ సిబ్బంది అంగన్వాడి సెంటర్లలో విధులు నిర్వహించడం తమను బాధిస్తుందని తక్షణమే ఆ పనులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐకెపి సిబ్బంది తమ విధులలో జోక్యం చేసుకుంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని తక్షణమే తమ సెంటర్లలోకి వెళ్లకుండా వారి విధులు వారు నిర్వహించుకోవాలని అన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చడానికి తమకు సహకరించాలని తప్ప తమను ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష

మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్

నవతెలంగాణ-బోధన్

నివాస ప్రాంతాల సమీపంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఆరోగ్యానికి రక్షణ అని బోధన్ మున్సిపల్ చైర్మెన్ ఖమర్ అహ్మద్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) రాకాసి పేటలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీటిని సేవించాలని, తినుబండారాలపై ఈగలు వాలకుండా రక్షించుకోవాలని సూచించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో మురికి లేకుండా, పనికిరాని వస్తువులలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. మురికి వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అలాగే తడి, పొడి చెత్త వేరు ఉంచాలని దానిని మున్సిపల్ సిబ్బంది సేకరిస్తారని అన్నారు. గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ కై ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలచంద్రం, నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు వెంటనే రుణమాఫీ చేయాలని తీర్మానం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని బినోల సొసైటీలో 60వ మహాజన సభను చైర్మన్ మగ్గరి హన్మండ్లు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడాపూర్, నాళేశ్వర్ గ్రామాల్లో గిడ్డంగులను నిర్మించాలని, అసైన్డ్ భూములకు పంట రుణాలను ఇవ్వాలని, అర్హులైన వారికి రుణమాఫీ వెంటనే విడుదల చేయాలని, సంఘం బైలాలను సవరణ అమెండ్మెంట్ చేయాలని, మోకన్‌పల్లి సహకార సంఘాన్ని విడదీసి యధావిధిగా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు విజయ్‌కుమార్, గంగాధర్, ప్రదీప్‌రావు, బాలచందర్‌గౌడ్, లక్ష్మీ, సీఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం 12వ రోజు తెలంగాణ యూనివర్సిటీలోని ప్రధాన ద్వారం వద్ద తెలంగాణ యూనివర్సిటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు బట్టు సురేష్ మాట్లాడుతూ.. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసి యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే కేసిఆర్ తెలంగాణ యూనిట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా రెగ్యులరైజ్ చేసి తమ జీవితాల్లో వెలుగు నింపి వాళ్ళని ఆదుకోవాలని ఆయన కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే వచ్చేనెల ఏడు నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, నరేష్, సతీష్, సుధీర్, ప్రేమ్‌కుమార్, తిరుపతి, గంగాధర్, నవ్య, మౌనిక, మంజుల, సవిత, సిత, సునీత, గులాబ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రధానోపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్, ఆర్మూర్ మండలానికి బదిలీల్లో భాగంగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆహ్వాన కార్యక్రమం ఎంఈఓ రాజగంగారం ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన హెడ్మాస్టర్లు వనజారెడ్డి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ఆర్మూర్, ఎం.శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్ పెర్కిట్, జి.నారాయణ జెడ్పిహెచ్ఎస్ సుర్బిర్యాల్, చేతనకుమారి జడ్పిహెచ్ఎస్ చేపూర్, ఎం.నరేందర్ జెడ్పిహెచ్ఎస్ ఆలూర్, పండరి జడ్పిహెచ్ఎస్ మచ్చర్ల, ఇందిరా జెడ్పిహెచ్ఎస్ గోవింద్‌పేట్, రమణారెడ్డి జడ్పిహెచ్ఎస్ రామచంద్రపల్లి, ధృపద్ కుమార్ జడ్పిహెచ్ఎస్ గుత్ప, నాగరాజు జడ్.పి.హెచ్.ఎస్ కల్లెడకు వచ్చారు. వీరికి మండల విద్యాశాఖ తరపున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యాశాఖలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఆర్మూర్‌లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నమ్మకాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి వెంకట్ నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యమే బలం

నవతెలంగాణ-మద్నూర్

ఇటీవల జుక్కల్ నియోజకవర్గం స్థాయి మున్నూరు కాపుల సింహ గర్జన బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేకంగా కృషిచేసిన మున్నూరు కాపులను శనివారం సన్మానించారు. డాక్టర్ బండి వార్ విజయ్, పాకల విజయ్, కృష్ణ పటేల్, మున్నూరు శంకర్రావు, వీరితో పాటు మద్నూర్ మండలంలోని లచ్చన్, పెద్దతడుగూర్, డోంగ్లి, అంతాపూర్, హెచ్ కేలూర్, తదితర గ్రామాలకు చెందిన మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షులకు మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సారంగులవారు గంగారం ప్రత్యేకంగా సన్మానించారు.

ఎన్నికల కోడ్‌రాకముందే

- ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-లింగంపేట్

ఎన్నికల కోడ్ రాకముందే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టి పి సి సి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గృహా లక్ష్మి పథకం దరఖాస్తూ చేసుకున్న లబ్ధి దారులకు ప్రొసెడింగ్ ఆడర్ కపి సకాలంలో అందించాలన్నారు. అదే విధంగామైనార్టీ కార్పొరేషన్ లోన్ లు బ్యాంక్ లింకు లేకుండా చెక్కులు పంపిణ చేయాలి డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉంటే కేవలం కామారెడ్డి నియోజకవర్గంలోనే 600 మంది మైనార్టీ మహిళలకు కుట్టుమిషిన్‌లు పంపిణీ చేశారని, మిగతా చోట్లా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

పోడు రైతులకు రుణాలు ఇవ్వాలి

- రైతుల డిమాండ్
- పలు సొసైటీల్లో వార్షిక మహాజన సభ
- పలు తీర్మానాలకు ఆమోదం

నవతెలంగాణ-పిట్లం

సింగిల్ విండో పరిధిలోని పోడు పట్టాలు పొందిన రైతులకు రుణాలు పొందే వెసులుబాటు కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిన్నకొడప్‌గల్, రాంపూర్ సింగిల్ విండోలా మహాజన సభలు చైర్మన్లు నారాయణరెడ్డి, శపథం రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు కలిగిన రైతులకు గతంలో అప్పులు పొంది, రుణమాఫీలో మాఫీ అయినప్పటికీ తిరిగి అప్పులు ఇవ్వరాదనే సాకుతో ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని, మాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కొత్త సభ్యులకు రుణాలు ఇవ్వాలని సభను కోరారు. బండాపల్లి సొసైటీ పరిధిలో గల ఖాళీ స్థలము లకు మార్కెట్ యార్డ్ నుండి మెటల్ రోడ్డు వరకు మొరముతో చదును చేయాలన్నారు. కొత్త రైతులకు మెంబర్ షిప్ కల్పించి రుణాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కవిత, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, సునీత, వైస్ చైర్మన్లు సాయగౌడ్, పుట్టి రాములు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.


పిట్లం : సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్


భిక్కనూర్‌లో..

2023 వరకు రైతులకు రుణమాఫీ చేయాలి

భిక్కనూర్: 2023 వరకు రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రైతులు ముక్తకంఠంగా తీర్మానం చేశారు. శనివారం మండలంలోని అంతంపల్లి, రామేశ్వర్ పల్లి గ్రామాలలో వార్షిక మహాజనసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లావుని పట్టా ఉన్న రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలని, జనతా ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందజేయాలని తీర్మానం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయ నున్నట్టు సొసైటీ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, భూంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు మధుమోహన్‌రెడ్డి, సుమలత, పోతిరెడ్డి, వైస్ చైర్మన్‌లు రాజిరెడ్డి, చంద్రశేఖర్, రామేశ్వర్‌పల్లి వీడీసీ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ రాజిరెడ్డి, సీఈఓ లు శ్రీనివాస్, శంకర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం మహాజన సభ నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మర్రి సదాశివరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.సంఘ జమ ఖర్చులు చదివి వినిపించారు. సంఘం వ్యాపారాన్ని గణనీయంగా వృద్ధి చేశామని తెలిపారు. ఎరువుల అమ్మకాలు గతంలో కంటే రెట్టింపు చేశామని వివరించారు. రామారెడ్డి , మర్కల్ లో సబ్సిడీ కింద గోదాములు నిర్మిస్తున్నామని తెలియజేశారు. వచ్చిన ప్రజా ప్రతినిధులు పాలకవర్గం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పైడి జానకి , ఎంపిటిసి సంకరి లక్ష్మి యంపిపి దశరథ్ రెడ్డి, కాసర్ల రాజేందర్, వైస్ చైర్మన్ పశుపతి, సంఘం పరిధిలోని సర్పంచ్ లు సంగారెడ్డి, చందర్ నాయక్, రాజనర్సు, సంఘం డైరెక్టర్లు బత్తుల రాములు, భాస్కర్, ప్రవీణ్, లక్ష్మా గౌడ్, ఉమా మహేశ్వర రావు, రాజేందర్ రెడ్డి, క్రిష్టా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సహకార సంఘం అభివృద్ధికి కృషి

బిచ్కుంద : బిచ్కుంద రైతు సహకార సంఘం ద్వారా నూతన రైస్ మిల్ నిర్మాణం చేపట్టి, రైతులకు ఎరువులు సరఫరా చేసి రైతులు పండించిన పంటలు కొనుగోలు చేసి రైతు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షులు శ్రీహరి బాలాజీ అన్నారు. శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో 55వ మహాజన సభ నిర్వహించారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జమా ఖర్చులు, కొనుగోళ్ల ఇతరాత్రా వివరాలతో పాటు అర్ధవార్షిక నివేదికలు సిబ్బంది చదివి వినిపించారు. అధ్యక్షులు శ్రీహరి బాలాజీ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని గ్రామాలలో 250 మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం, రైతు సహకార సంఘం ద్వారా 30 సంవత్సరాల క్రితం నిర్మించిన రైస్ మిల్లు శిథిలావస్థకు చేరుకోవడంతో నాలుగు టన్నుల సామర్థ్యంతో నూతన టెక్నాలజీ పరికరాలతో రైస్‌మిల్ నిర్మాణానికి తీర్మానించారు. శాసనసభ్యులు హనుమంత్ షిండే సహాయ సహకారాలతో నూతన రైస్ మిల్ నిర్మాణంతో పాటు కార్యాలయ ఆవరణలో షెటర్లు నిర్మాణం చేపట్టి సంఘం అభివృద్ధి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా 334 మంది రైతులకు రెండు కోట్ల పైన రుణమాఫీ వచ్చిందని తిరిగి 160 మంది రైతులకు సంఘం ద్వారా 81 లక్షల పై రుణాలు ఇచ్చామన్నారు. ఎస్బిఐ బిచ్కుంద బ్రాంచ్ ఆధ్వర్యంలో సహకార సంఘానికి చెల్లిస్తున్న డబ్బులపై అధిక వడ్డీ వేయడం వల్ల సంఘం పరిధిలోని రైతులు తీవ్ర నష్టం కలుగుతున్నదని బిచ్కుంద రైతు సహకార సంఘాన్ని ఎన్డీసీసీ బ్యాంకులో మార్చుటకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంఘం కార్యాలయ ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు సభ్యులు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాదవరావు, సంఘం డైరెక్టర్లు దర్పల్ సంజు, పోతులఅశోక్, శంకర్ నాయక్, సాయినిశంకర్, అనిశెట్టి శివరాజ్, చంద్రకాంత్ పటేల్, గణపతి రెడ్డి, అబ్దుల్ కలీక్, సీఈవో శ్రవణ్ కుమార్, క్యాషియర్ సచిన్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


బిచ్కుందలో మాట్లాడుతున్న శ్రీహరి బాలాజీ


సదాశివనగర్‌లో..

పంచాయతీల విద్యుత్తు చార్జీలు చెల్లించాలి


మాట్లాడుతున్న ఎంపీవో బ్రహ్మం

నవతెలంగాణ-పిట్లం

పంచాయతీల విద్యుత్ చార్జీలు చెల్లించాలని ఎం పి ఓ బ్రహ్మం సూచించారు. శనివారము మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల భవనంల, వాటర్‌సప్లై, స్ట్రీట్‌లైట్స్‌కు వినియోగించిన విద్యుత్ బకాయిలను సత్వరమే చెల్లించాలని ఆయన ఆదేశించారు. పంచాయతీ లలో ఇంటి పన్నులకు గాను స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం చేపట్టి వసూలు చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లో విద్యుత్తు , త్రాగునీరు , మరుగుదొడ్ల కనీస వసతుల ఏర్పాట్లపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ , జూనియర్ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన


పనులు ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణనికి స్థానిక నాయకులతో కలసి గ్రామ ఉప సర్పంచ్ సోమరిపేట్ రవి భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడ సాయిలు, వార్డుసభ్యులమాడ సుధాకర్, కొంకి అనూష, సోమరిపేట్ మంజల, తోట సాయవ్వ, పంచాయతీ సెక్రటరీ రేణుక, సీనియర్ నాయకులు కోటయ్య, దత్తు, బాలరాజ్, సాయిలు, అంజి, భూపతి, రాంకోటయ్య, పోచయ్య, లింగయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కామారెడ్డికి భారీగా తరలిన లబానా నాయకులు


కామారెడ్డికి తరలుతూ నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

లబనా నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో తలపెట్టిన చలో కామారెడ్డి లబనా ఏక్తా ర్యాలీకి పిలుపు ఇవ్వడంతో మండలంలోని ప్రతి తండా నుంచి లబానా నాయకులు, పురుషులు, మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల లబానా యూత్ అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఎస్టీ రిజర్వేషన్లు తో పాటు పొడుభూముల పట్టాలు జీవో 245 ను ప్రభుత్వం వెంటనే అమలు చెయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జలాల్లో ఉన్న లబనా నాయకులకు ముందస్తు పోలీసులు అరెస్ట్ చేయడంతో మా ఉద్యమాన్ని అణచివేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల పరిధిలో డెంగ్యూ సీజనల్ వ్యాధులు ఎక్కువ ప్రబలడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోచమ్మగల్లీలో పి.హెచ్.సి కిసాన్‌నగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంపు శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.. ఈ హెల్త్ క్యాంపు ద్వారా జ్వరం, దగ్గు, జలుబు ఉన్నవారిని గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించామని, వారికి కావాల్సిన మందులు అందజేశామని తెలిపారు. ప్రజలు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. మురుగునీరు నీటి వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపారు. సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి, ఆరోగ్య విస్తరణాధికారి ప్రభాకర్, ఆరోగ్య పర్యవేక్షకులు వాణి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులున్నారు.

పాత పద్ధతిలోనే ఫతేనగర్ భూములకు క్రాఫ్ లోన్లు

- చైర్మన్ అబ్బన్న

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని ఫతేనగర్ భూములకు పట్టాలు లేనందున ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో పాత పద్ధతిలోనే క్రాఫ్ లోన్లను మంజూరు చేయాలని మహాజన సభలో తీర్మానించారు. మండల కేంద్రంలోని సొసైటీలో 61వ మహాజన సభను చైర్మన్ అబ్బన్న అధ్యక్షతన శనివారం నిర్వహించగా కార్యదర్శి మహేష్ జమ ఖర్చులు, వ్యాపార లావాదేవీలు, లాభనష్టాల ఖాతా అంచనా బడ్జెట్ సభ ముందుకు తీసుకురాగా సరైనదిగా భావించి ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘంలో 903 రుణమాఫీ సభ్యులు ఉండగా 599 మంది రైతులకు రుణమాఫీ కాగా ఇంకా 304 మంది రైతులకు సైతం రుణమాఫీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అత్యవసరానికి ఆటంకం


- అధ్వాన్నంగా దన్నూర్ రోడ్డు


గుంతలమయంగా మారిన రోడ్డు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని దన్నూరు గ్రామ రోడ్డు పూర్తిగా చెడిపోయి అద్వాన్న స్థితికి చేరింది. ఈ రహదారి పరిస్థితి బాగు లేక అత్యవసర పరిస్థితుల్లో వెళ్లేందుకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు చెడిపోయి గుంతల మయంగా మారడమే కాకుండా ఒకచోట బ్రిడ్జి కట్టవలసి ఉండగా అక్కడ భారీగా గుంతపడి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిందని దీనిలో నుంచే రహదారి గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రాత్రి వేళల్లో అత్యవసరం ఏర్పడితే గుంతల్లో చిక్కుకునే పరిస్థితి నెలకొన్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డును అధికారులు, పాలకులు పట్టించుకోని బాగు చేయాలని కోరుతున్నారు.

డిమాండ్‌లు పరిష్కరించే వరకూ పోరు


రాస్తారోకో నిర్వహిస్తున్న ఆశాలు

నవతెలంగాణ-భిక్కనూర్

ఆశాలు న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకూ తమ ఆందోళనలను కొనసాగిస్తామనివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు స్పష్టంచేశారు. శనివారం భిక్కనూర్ పట్టణంలో ఆశా వర్కర్లు సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించారు. అనంతరం కొత్త నరసింహులు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆగదని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-వర్ని(చందూర్)

సహకార సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలని సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్ అన్నారు. శనివారం చైర్మన్ ఆధ్వర్యంలో సహకార మహాజన సభను ఏర్పాటు చేశారు. గత ఏడాది జమ, ఖర్చులను వినిపించారు. తదుపరి విషయాలను డైరెక్టర్ల మేరకు ఆమోదించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మాధవరెడ్డి, మేడిపల్లి సాయిలు, కల్లూరి రాంరెడ్డి, కోతోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాధారపు రుక్మిణి రాంరెడ్డి, రాథోడ్ బజన్‌లాల్, బల్లయ్యె, సొసైటీ సెక్రటరీ భూమయ్య, ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కవిత అంబర్‌సింగ్, కారేగాం సర్పంచ్ దేవిసింగ్, మేడిపల్లి సర్పంచ్ రవి, గ్రామ రైతులు కొత్తోల్ల సాయిరెడ్డి, మాధురి శ్రీనివాస్‌రెడ్డి, సాకలి బాబు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం


ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ- రామారెడ్డి

ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగంలో ఒక భాగమని, తోటి ఉద్యోగులను, ప్రజాసేవను వదిలి వెళుతున్నానని బాధ, విరమణ తర్వాత పూర్తి సమయం కుటుంబానికి కేటాయిస్తున్నానని సంతోషంతో కూడుకున్న ఈ సమయం మధురానుభూతిని ఇస్తుందని ఎంపీపీ దశరథ్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో విజయ్ కుమార్ పదవి విరమణ మహోత్సవాన్ని ఎంపీపీ దశరథ్ రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని ముద్రాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... విజయ్ కుమార్ అంచలంచలుగా ఎంపీడీవో స్థాయికి ఎదిగి ప్రజలకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఎంత ఒత్తిడిలో ఉన్నా సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని కొనియాడారు. సంక్షేమ సంఘం నాయకునిగా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని సహా ఉద్యోగులు కొనియాడారు. పదవి విరమణ పొంది ఆయురారోగ్యాలతో, శేష జీవితాన్ని ఆనందంతో గడపాలని కోరారు. కార్యక్రమంలో సీఈఓ సాయా గౌడ్, ఎంపీపీ దశరథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్రావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు రాజా గౌడ్, సర్పంచుల పూర్వ అధ్యక్షులు బొమ్మిడి రామ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, ఎంపీ ఓ సవితా రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే

అంగన్‌వాడీల డిమాండ్‌లు నెరవేరుస్తాం

నవతెలంగాణ-పిట్లం

అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అంగన్‌వాడీల డిమాండ్‌లు పరిష్కరిస్తామని జుక్కల్‌నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గంగారం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుకోవడంతో పొర్లు దండాలతో నిరసన వ్యక్తం చేశారు. వీరి ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసే ఆలోచన ఆయనకు లేదన్నారు. రెండున్నర నెలలు ఓపికతో ఉండాలని, ఏలాంటి ఆలోచనలకు, ఇబ్బందులకు గురికా వద్దని అంగన్వాడి ఉద్యోగులకు ధైర్యాన్ని ఇచ్చారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టగానే అంగన్వాడీ ఉద్యోగుల కోరికల్ని సంపూర్ణంగా నెరవేర్చడం ఖాయమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జంబిగే హన్మాండ్లు, అడ్వకేట్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ బొడ్డ రాజు, రవి, నీల బోయిన ప్రవీణ్, పండరి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

స్వాతంత్ర సమరయోధుల

త్యాగాలు మరువలేనివి

- తపాలా శాఖ కామారెడ్డి సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివని, వారు దేశానికి చేసిన పోరాటం చాలా గొప్పదని తపాలా శాఖ కామారెడ్డి సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని భిక్కనూర్, రామేశ్వర్ పల్లి గ్రామాలలో స్వాతంత్ర సమరయోధుల ఇంటికి వెళ్లి వారి వారసులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మేరీ మిట్టి-మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల ఇంటి పరిసరాల నుండి మట్టిని సేకరించి ప్రధానమంత్రి కార్యాలయానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు తునికి వేణు, పోతిరెడ్డి, పోస్ట్ మాస్టర్ రాజేందర్ రెడ్డి, తపాలా అధికారులు మహబూబ్‌రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, సిబ్బంది రాములు, రచన, రాకేష్, సుజాత, ప్రియాంక, సుస్మిత, సురేష్, రామచంద్రం, స్వామి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

దన్నూర్‌లో ముగిసిన 'పురాణం'

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని దన్నూర్ గ్రామంలో గల దేవాలయం వద్ద నెలరోజులపాటు పురాణం నిర్వహించారు. ఈ పురాణంలో రోజు గ్రామస్తులకు మహారాజులు పురాణాల గురించి కీర్తన ద్వారా తెలియజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. శ్రావణమాసం ముగిసినందున దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు సర్పంచ్ ముక్తాబాయి మారుతి ఎంపీటీసీ సభ్యులు యాదవ్ పటేల్ ఉప సర్పంచ్ ఆ గ్రామ పెద్దలు గ్రామస్తులు తెలిపారు శనివారం నాడు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టడంతో దన్నూరు గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది.



నలందలో ప్రొఫెషనల్ డే

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద ప్రీ స్కూల్‌లో శనివారం ప్రొఫెషనల్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వాళ్ళు ఏ రంగంలో రాణించాలి అనుకుంటున్నారో ఆ వేషధారణలో డాక్టరుగా, ఇంజనీరు, లాయర్, టీచర్, పోలీస్, ఆర్మీ సోల్జర్స్, బ్యాంక్ మేనేజర్ వేషధారణలో అలరించారు. నలంద యాజమాన్యం మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో తమకంటూ ఒక లక్ష్యం అంటూ ఉంటుందని, ఆ లక్ష్యం కోసం బాల్యం నుండే ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ఆయా వృత్తుల గొప్పతనం గూర్చి విద్యార్థులకు తెలియజేయడం, వారు నిర్ణయించుకున్న ప్రొఫెషన్‌ను చేరుకోవాలంటే ఎలా కష్టపడాలి?, ఏయే మార్గాలు అనుసరించాలి?, అనే విషయాల పట్ల అవగాహనం కల్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, ప్రీ స్కూల్ టీచర్స్ అరుంధతి, శ్రావణి, అర్షియా, ఫాతిమా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

నీలా సింగిల్‌విండో చైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల సొసైటీ చైర్మన్‌ను బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల రెంజల్ మండలంలో పొద్దుతిరుగుడు పంట పండించిన రైతులకు విక్రయించుకోవడానికి నానా అవస్థలు పడటంతో, పెగడపల్లి సొసైటీ ద్వారా వాటిని విక్రయించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు అండగా నిలిచారని వారన్నారు. మండలంలో పొద్దు తిరుగుడు పంటను సాగు చేస్తున్న రైతులకు నీల సొసైటీలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి విక్రయించడమే కాకుండా సొసైటీకి లాభాలను తీసుకువచ్చారని, రైతు రాఘవేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవాచారి, సుభాష్, భాస్కర్, అక్తర్, నవీపేట్ బలరాం, ఆకాష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

అరెస్టును ఖండిస్తున్నాం

- చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/వర్ని

చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి 22 రోజులుగా, జైల్లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాద్ టిడిపి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి దేగం యాదగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజామాబాద్ నగరంలో ధర్నాచౌక్ వద్ద నాల్గవ రోజు దేగాం యాదగౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు చూస్తుంటే భయంకరంగా ఉన్నాయని అన్నారు. ఏ తప్పు



నిజామాబాద్ సిటీ : దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు

చేయని చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి 22 రోజులుగా, జైల్లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థను, పాలన విభాగాన్ని జగన్ తన కబంధహస్తాల్లో ఉంచుకున్నారని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, పార్లమెంట్ కమిటీ నాయకులు షేక్ అహ్మద్, అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బ నర్సింహ, విద్యార్థి విభాగం అధ్యక్షులు సచిన్ పటేల్, అర్బన్ సీనియర్ నాయకులు అంబిక సత్యనారాయణ, లవంగ రాజు, రవికుమార్ పాటిల్, నాగేశ్వరరావు, లక్ష్మీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ర్యాలీ..

వర్ని : ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అఖిల పక్షాల పార్టీ నాయకులు, కమ్మ సంఘం సభ్యులు భారీ ర్యాలీ చేపట్టారు. సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నుంచి పలు వీధులలో బైక్, ఖాళీ నడకలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అఖిల పక్షాల నాయకులు, కమ్మ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం జగన్‌కు తగదన్నారు. రాజకీయ కుట్రతో జగన్ చంద్రబాబును అరెస్ట్ చేయించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ర్యాలీలో మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న పలువురు

ఈవ్‌టీజింగ్ చేస్తే షీటీంకు సమాచారం ఇవ్వండి


మాట్లాడుతున్న పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-ఆర్మూర్

ఈవ్‌టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా ఈవ్‌టీజింగ్ చేసినా షీటీంకు సమాచారం ఇవ్వాలని షీ టీం కానిస్టేబుళ్ల, విగ్నేష్, సుమతి లు అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నందు సైబర్ క్రైమ్ గురించి శనివారం విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీటీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అంజమ్మ, హెడ్‌కానిస్టేబుల్ ముత్యంరావు, డబ్ల్యూ పిసి సుకన్య, కళాశాల ప్రిన్సిపాల్ ధన వేణి, ఉపాధ్యాయులు 400 విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం


ప్రధానోపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవిందపేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాడవేడి పద్మావతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని తపస్ జిల్లా ఉపాధ్యక్షురాలు నల్లా కిషన్‌రెడ్డి, దయసాగర్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు



మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్


మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం సర్పంచ్ రమేష్ కుమార్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, స్ప్రే మందులను పిచికారీ చేయించాలని, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయడం, పైప్‌లైన్ల లీకేజీలను మరమ్మతులు జరిపించడం, గ్రామంలోని చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించడం తదితర పనులపై తీర్మానాలు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నం గంగామని, పాలకవర్గ సభ్యులు అగ్గు వెంకటి, గంగారెడ్డి, రంజిత్ కుమార్, సిరాజుద్దీన్, మంగళపాడ్ లక్ష్మణ్, ఇర్ఫానా, లక్ష్మీ గారి రేఖ, కనకవ్వ గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు, సిబ్బంది శంకర్, ప్రవీణ్ కుమార్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2న మాంసం దుకాణాలు బంద్

నవతెలంగాణ-తాడ్వాయి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న అన్ని చికెన్, మాంసం దుకాణాలు, చేపల మార్కెట్ మూసివేయవలసినదిగా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో దుకాణదారులకు విజ్ఞప్తి చేశారు. దుకాణాదారులు తాకీదులు జారీచేశామని, ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు


బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన సుమారు 150 మంది జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, సర్పంచ్ ఇందూర్ సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నరేష్, ఉపసర్పంచ్ జగదీష్ యాదవ్, కోఆప్షన్ అజీమ్, బంగారు లింగం, రాజయ్య, తోక పోశెట్టి, చాట్ల లక్ష్మణ్, బాదావత్ అంబర్ సింగ్, భూపతి, మాజీ సర్పంచ్ రామారావు, కెతవత్ సాధు, గడ్డల సాయిలు, గడ్డల ప్రవీణ్, వేముల శ్రీనివాస్, సుంకరి శివారెడ్డి, ఉలింగ సాగర్, సాయిరాం, నవీన్, రవి పాల్గొన్నారు..

పాలిటెక్నిక్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామబాద్ నగరంలో గల పాలిటెక్నిక్ కళాశాల సమస్యల పరిష్కరించాలని పిడిఎస్యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ వంశీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు కళాశాల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాహ్నవి, తిరుమలేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నలుమూలల వివిధ జిల్లాల నుంచి నిజామబాద్ నగర కేంద్రంలో గల పాలిటెక్నిక్ కళాశాలకు విద్యార్థులు తమ చదువుల నిమిత్తమై వస్తున్నారని అన్నారు. కానీ విద్యార్థులకు సరిపడా కళాశాల బాల, బాలికల వసతి గృహాలు లేకపోవడం దారుణమన్నారు. వెంటనే పాలిటెక్నిక్ కళాశాల బాల, బాలికల వసతి గృహాలను నిర్మించాలని కోరారు. కళాశాల లైబ్రరీలో ఈసెట్ విభాగాలకు చెందిన పుస్తకాలను అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. కళాశాలలో, వసతిగృహాలలో నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులకు అనుగుణంగా నియమించాలన్నారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్యు కళాశాల కమిటీ నాయకులు మహేష్, మానస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేను సన్మానించిన మామిడిపల్లి యాదవ సంఘం సభ్యులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి యాదవ సంఘం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డిని శనివారం కలిసి సన్మానించారు. కుల సంఘాలకు నిధులు మంజూరు చేస్తూ పట్టణ అభివృద్ధికి నిర్విరామ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు మల్యాల నర్సారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ కోనపత్రి కవిత కాశీరాం, యాదవ సంఘం సభ్యులు మహిపాల్, మాణిక్యం, బచ్చాయి, భాజన్న తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలి

నవతెలంగాణ-బోధన్

సాలూర సొసైటీ అభివృద్ధికి సొసైటీ డైరెక్టర్లు, సంఘం సభ్యులు కృషి చేయాలని సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ అన్నారు. శనివారం అల్లె జనార్ధన్ అధ్యక్షతన సాలూర సొసైటీలో సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి బి.బస్వంతరావు 2022-2023 వార్షిక నివేదికను, 2023-2024 జమ ఖర్చులను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం సంఘం అధ్యక్షులు అల్లె జనార్ధన్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ఒకరికి ఒకరు సహకారాలు అందిస్తూ సహకార వ్యవస్థను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేయాలన్నారు. అలాగే సాలూర సంఘం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు, శాసనసభ్యులు షకీల్ అమెర్‌కి, బ్యాంక్ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డికి,



మాట్లాడుతున్న సొసైటీ చైర్మెన్

అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2022-2023 వార్షిక నివేదిక, 2023-24 జమ ఖర్చులను వివరించారు. 2022-2023 ఆడిట్ సర్టిఫికెట్‌ను ప్రవేశపెట్టారు. సొసైటీ పరిధిలోని 915 మంది సభ్యులకు, 426 మందికి రైతు రుణమాఫీ అయిందని తెలిపారు. మిగతా సభ్యులకు కూడా త్వరగా వర్తింపు చేయాలని, ప్రభుత్వం సూచించిన నూతన సంఘం బైలా, సంఘం ఉద్యోగుల నిబంధనావళి, బ్యాంక్ లోన్ ద్వారా 250 మెట్రిక్ టన్నుల గోదాంను, దుకాణ సముదాయాలను నిర్మించాలని సభలో ఆమోదం తెలిపారు. కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని, సంఘం అభివృద్ధికి నూతన పనులు చేపట్టాలని తీర్మానించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు డి.సందీప్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు ముట్టెన్ గంగారం, బి.దేవేందర్ పటేల్, బచ్చు సాయిలు, గంటె హెట్లప్ప, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కన్నె సాయిలు, ఎంపీటీసీ కండెల సవిత, శివాలయ చైర్మెన్ శంకర్ పటేల్, గ్రామ పెద్దలు ఇల్తెపు రమేష్, అల్లె రమేష్, కన్నె రమేష్, కన్నె సాయిరెడ్డి, శివప్ప పటేల్, బండే శివరాజ్, మైదపు నాగరాజు, బుద్దే లక్ష్మణ్, ఖదీర్, బాగే శ్రీకాంత్, జి.మల్లేష్, అంబదాస్, రత్నేల్లి లింగయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

అక్టోబర్ 3వ తేదిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే సభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్లమెంటు ఇంచార్జి వెంకట్ రమణి కోరారు. శనివారం సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్న మహాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి బాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, బోధన్ నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బోధన్ నియోజకవర్గ ప్రభారీ రాంచరణ్ యాదవ్, సాలూర మండలాధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను పావుగా వాడుకుంటున్న ప్రభుత్వం

- మండల సమాఖ్య కార్యాలయం ముందు అంగన్వాడీల బైఠాయింపు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని అంగన్వాడీ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో ఉండగా కేంద్రాల తాళాలను పగులగొట్టించిన ప్రభుత్వం, మహిళా సంఘాల వీఏవోలను పావులుగా వాడుకుంటూ అంగన్వాడీ కేంద్రాలను నడిపేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ.. గతంలో వీఏవోలు సమ్మె చేస్తే తాము మద్దతు ఇచ్చామని, కానీ ప్రస్తుతం తాము సమ్మె చేస్తుంటే మద్దతుగా ఉండాల్సింది పోయి అధికారులు ఆడించినట్లు ఆడుతూ తమకు ద్రోహం చేస్తున్నారన్నారు. గత 20 రోజులుగా తాము చేస్తున్న సమ్మెను పట్టించుకోని ప్రభుత్వం, సమ్మెను నిర్వీర్యం చేయడానికి మాత్రం అనేక రకాలుగా కుట్రలు పన్నుతుందని విమర్శించారు. అందులో భాగంగానే మహిళా సంఘాల సభ్యులపై ఒత్తిడి తెచ్చి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇష్టం లేకున్నప్పటికినీ మహిళా సంఘాల సభ్యులు కూడా అధికారుల బెదిరింపులు, ఒత్తిడికి తలొగ్గి పౌష్టికాహారం అందించే పనులు చేస్తున్నారన్నారు. అధికారులు మహిళా సంఘాల సభ్యులపై ఒత్తిడి తీసుకురావడం సరైంది కాదన్నారు. మహిళ సంఘాల సభ్యులు అంగన్వాడి ఉద్యోగులకు సహకరించి, అంగన్వాడి సేవలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం సెర్ప్ సీసీ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.


వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

లాభాల బాటలో సొసైటీ

- నీలా సొసైటీ చైర్మన్ ఇమామ్ బేగ్

నవతెలంగాణ-రెంజల్


గత కొన్ని సంవత్సరాలుగా నష్టాలలో ఉన్న సొసైటీని లాభాల బాటలోకి తీసుకురావడానికి పాలకవర్గ సభ్యుల సహకారంతో నష్టాలనుంచి బయటపడ్డామని నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని నీలా సొసైటీ చైర్మన్ ఇమాంబేగ్ అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా 900ల మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా, కేవలం 350 మందికి 72 లక్షల రుణమాఫీ జరిగిందని, మిగతా రైతులకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ సొసైటీకి కోటి రూపాయల వరకు రుణమాఫీ రావాల్సి ఉందన్నారు. తమ సొసైటీ 58 లక్షల రూపాయలు నష్టాల్లో ఉండగా, దానిని 18 లక్షల బాకీ మాత్రమే ఉందన్నారు. నూతనంగా రుణాలు తీసుకునే రైతులకు 45 వేల రూపాయల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు, శనగ కొనుగోలు, పొద్దుతిరుగుడు కొనుగోలు ద్వారా 57 లక్షల వరకు సొసైటీకి లాభం చేకూరిందన్నారు. మిగతా రైతులకు రుణమాఫీ చేయాలని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారానే విక్రయించాలని ఆయన కోరారు. రుణాలను రైతులు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలను పొందాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నవీపేట్ బలరాం, నూనెల ఆకాష్, లాయ కలిఖాన్, స్థానిక రైతులు రాఘవేందర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవాచారి, సుభాష్, భాస్కర్, అక్తర్, విట్టల్, సొసైటీ కార్యదర్శి ఎస్.రాందాస్, సిబ్బంది హర్బాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మెన్

పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద ఐస్ ఫ్యాక్టరీ ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రానికి చెందిన ఎండి యూసుఫ్‌కు ప్రైమ్ మినిస్టర్ ఫండ్ కింద ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ కోసం 17లక్షల 60 వేలు బ్యాంక్ లోన్ ద్వారా మంజూరు కావడంతో శనివారం పీడీ చంద్రునాయక్ చేతుల మీదుగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశం, ఏపీఎం శ్యామ్, ఎస్బీఐ మేనేజర్ రాము, సీసీలు సంతోష్, నవీన్, అకౌంటెంట్ సుప్రియ, వీవోఏలు పాల్గొన్నారు.


ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న పీడీ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజయ్ హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి విజయ్ హైస్కూల్ విద్యార్థులు సబ్-జూనియర్ రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.కవితా దివాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లిలో జిల్లాస్థాయి సబ్-జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్న విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఈ.రాకేష్‌రెడ్డి (10వ తరగతి), యం.హరిప్రియ (10వ తరగతి) అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనారని తెలియజేసారు. నేడు 2వ తేదీలలో పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరఫున సన్నిత ప్రాతినిధ్యం వహించినట్లు ఆమె తెలియజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయులైన ఈ.సురేష్, పి.ధర్మపురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

వార్షికోత్సవానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నందిపేట్



బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

మండలంలోని వెల్మల్ స్థానిక సిఎస్ఐ చర్చి వార్షికోత్సవానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు క్వింటాల్ బియ్యాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో సంఘం సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ.. అడిగిన వెంటనే స్పందించి చర్చి వార్షికోత్సవానికి తనవంతుగా క్వింటాలు బియ్యాన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన గెలుపు కోసం క్రైస్తవ సమాజం కృషి చేస్తుందన్నారు. సంఘం సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మట్ట అశోక్, కోమన్‌పల్లి జీవన్, చింతకుంట శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటల మార్పిడి చేయాలి

నవతెలంగాణ-వర్ని

తగిలేపల్లి గ్రామంలో కెనరా బ్యాంక్ వర్ని ఆధ్వర్యంలో పంటమార్పిడి పద్ధతులపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కేంద్రీయ కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కెనరా బ్యాంక్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నర్సరీ పెంపకం, కూరగాయల సాగు, పంట మార్పిడి గురించి రైతులకు వివరించారు. ముఖ్యంగా వర్ని ప్రాంతం రైతులు వరి పంటను ఎక్కువ మొత్తంలో సాగుపడి చేస్తారని, సారవంతం అనేది ఒకే రకమైన పంటను పండించడం వల్ల తగ్గుతుందన్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను పండించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్లు రవి, గోపాల్, శాస్త్రవేత్తలు రాజకుమార్, సర్పంచ్ వెంకన్న, ఉప సర్పంచ్ మహేష్‌గౌడ్, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

3న చలో హైదరాబాద్

- జయప్రదం చేయండి
- రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మేనేజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు చంద్రసింహ, మోహన్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

లక్ష్మణ్, సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8 నుండి సమ్మె నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా అదేవిధంగా ఈనెల మూడవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నగరంలోని మున్సిపల్ కార్మికులందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మేడే కానుకగా కార్మికులందరికీ పెంచిన వెయ్యి రూపాయలు అందరికీ ఇవ్వాలని, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండవ పీఆర్సీలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ఐఆర్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఏర్గట్లలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-ఏర్గట్ల



తనిఖీలో పాల్గొన్న అధికారులు

ఈ నెల సెప్టెంబర్ 22 నుంచి 29వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీల అనంతరం శనివారం డీఆర్డీఓ చంద్రునాయక్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులను గురించి చదివి వినిపించారు. అనంతరం డిఆర్డీఓ చంద్రునాయక్ మాట్లాడుతూ.. నాటిన మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఉపాధిహామీ పనులను తనిఖీ చేయాలని ఎంపీడీఓకు సూచించారు. కార్యక్రమంలో డీవిఓ నారాయణ, ఎంపీడీఓ రాజేశం, పీఎం అశోక్, ఎస్.ఆర్.పీ.మహేష్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోను ప్రజలు పట్టించుకోరు



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోను ప్రజలు పట్టించుకోబోరని కాంగ్రెస్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ తల్లారే నవీన్ తెలిపారు. శనివారం బోధన్ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై నిందలు వేసే ముందు బోధన్ ఎమ్మెల్యే షకీల్ నియోజకవర్గంలో గెలిచిన తన సొంత ప్రయోజనాల కొరకు దుబాయ్, హైదరాబాద్‌లో బిజినెస్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. బోధన్ ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతున్నారని వివరించారు. కార్యక్రమంలో టౌన్ యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, డిస్ట్రిక్ మైనార్టీ వైస్ చైర్మన్ బడు, జహీర్, హినాయత్, రిజ్వాన్, హైమద్, మున్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ 4వేల జీవన భృతిని అందించాలి

నవతెలంగాణ-భీంగల్

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం 4వేల రూపాయల జీవనభృతిని అందించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో భీంగల్ మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయం వరకు వచ్చి ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ముత్తన్న మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాల నుంచి 60 శాతం మందికి ఇప్పటివరకు జీవనభృతి ఇవ్వలేదన్నారు. బీడీ పరిశ్రమలో వివిధ రంగాలలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు 4వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి అమలు చేస్తానని హామీ ఇచ్చి కంప్యూటర్లలో జీవన భృతి వెబ్‌సైట్‌ను ఆపివేయడం సమంజసం కాదన్నారు. 4వేల జీవన భృతి ఇవ్వకుండా దినాలు గడిపితే హైవేను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యక్క మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు ఎప్పటికప్పుడు అమలు చేయనటువంటి మాటలు చెప్పుతూ హామీలు ఇస్తూ ఇప్పటివరకు బీడీ కార్మికులకు జీవన భృతి అమలు చేయకపోవడం శోచనీయమని వారు అన్నారు. ఇప్పటికైనా కటాఫ్ డేట్‌ను తొలగిస్తూ బీడీలు చుట్టే కార్మికులకు, నెలసరి ఉద్యోగులకు, బీడీ ప్యాకర్స్‌కు, బట్టి కార్మికులకు, బీడీ కమిషన్ దారులకు అందరికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.రమేష్, జిల్లా నాయకులు కే.రాజేశ్వర్, జి.అరవింద్, జిలకర నడ్పిన్న, ఎండి.నజీర్, బీడీ కార్మికులు ఏరియా నాయకులు లావణ్య, లక్ష్మి, గంగామణి, రాజక్క, రాధా, సునీత, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో ముగ్గురు ఎంబీసీ విద్యార్థుల చేరిక

నవతెలంగాణ-నవీపేట్

అత్యంత వెనుకబడిన ఎంబిసి కులాలలోని ముగ్గురు విద్యార్థులను ఎడపల్లి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఎంబీసీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు గుమ్ముల అశోక్ రెడ్డి, యంచ సర్పంచ్ లహరి ప్రవీణ్ శనివారం చేర్పించారు. ఈ సందర్భంగా అత్యంత వెనుకబడిన కులాలకు గురుకుల పాఠశాలలో ఐదు శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అందులో భాగంగా ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయిని అడ్మిషన్ చేయించి వారితో సహపంక్తి భోజనం చేసి మెనూను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న విజయరామారావు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ఈ నెల 3న నరేంద్ర మోదీ బహిరంగ సభ ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి విజయరామారావు బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ నగరంతో పాటు పలు మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. మొదట వినయక్ నగర్ , ఖిల్లా రామ మందిర్, పగడాల దుబ్బ, కంటేశ్వర్ 04 మండల లా శాఖల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జీ విజయరామారావు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 3న నగరం లోని జీజు కళాశాల లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ కి 20,000 జనమసమికరణ చేయాలని దానికి కార్యకర్తలు అందరూ ప్రజలని స్వచందగా తీసుకొని వారు కోరారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకు అనేక సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేసిందని అన్నారు. ప్రతి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించడానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం,జిల్లా ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మి నారాయణ,అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు రాము మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్,రోషన్ లాల్ బొర బీజేపీ నాయకులు కార్పొరేటర్లు పాల్గొన్నారు

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ చేపడుతున్న పనులలో భాగంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశానుసారం లబ్ధిదారులకు ధర్పల్లి జడ్పిటిసి జిల్లా యువ నాయకుడు బాజిరెడ్డి జగన్మోహన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్‌నాయక్, జడ్పిటిసి సుమలత గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు అశోక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు జమీర్‌ఖాన్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేద్దాం

- చైర్మన్ తరాచంద్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సహకార సొసైటీని రైతులు, పాలకవర్గం అధికారులతో కలిసి కృషి చేద్దామని, సహకార సొసైటీలో సూక్ష్మ తరహా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అవసరం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సహకార సొసైటీ చైర్మన్ బాదవత్ తారాచంద్ నాయక్, గజవాడ జైపాల్ అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్.డి, ఖిల్లా డిచ్‌పల్లి సహకార సొసైటీలలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ సిఈఓ నాగరాజ్, కిషన్ గత ఆరునెలల వ్యవధిలో సహకార సొసైటీ కి వచ్చిన జామ ఖర్చులను చదివి వినిపించారు. అసైన్మెంట్ భూములు,ఇతర భూములకు గతంలో రూణలను అందజేశామని, సొసైటి లో నియామ నిబంధనల మేరకు నేడు పట్ట భూములకు మాత్రమే రూణలను అందజేస్తున్నమని, అలా కాకుండా అన్ని భూములకు రూణలను అందజేయడానికి మహాజన సభ లో గతంలో సైతం ఏకగ్రీవంగా తీర్మానించమని, చేసిన తీర్మానం చేసిన పత్రాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. బిఅర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని తెలిపారు. రైతన్నల కోసం సహకార సొసైటీ వెన్నంటే ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చైర్మన్ తారాచంద్‌నాయక్, గజవాడ జైపాల్ అన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నూతనంగా రుణాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని, సొసైటీలో ఒక ఎకరానికి 45వేల చొప్పున అందజేస్తామని తెలిపారు. సహకార సొసైటీలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు ప్రకటించిన కటఫ్ తేదీలోన తీసుకున్న రైతుల ఖాతాల్లో జమ అవుతాయని, రైతులెవరూ అధైర్య పడొద్దన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు సొసైటీకి వచ్చి రుణాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోడెండ్ల స్వామి, కాయితి రాజ్‌కుమార్, శేర్ పాపన్నొల్ల గంగారాం, కుర్మ నీలవ్వ, ఎం.రాజేశ్వర్‌గౌడ్, మసిపెద్ది శ్రీనివాస్, సుంకెట సాయన్న, కమ్మరి నర్సయ్య, మాదిగి ఒడ్డెమ్మ, బొక్క గంగాధర్, మేకల రమేష్, డి.నాగేశ్వర్‌రావు, వీరప్రభు, డైరెక్టర్లు, పిఏసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

ఎం.ఎస్.స్వామినాథన్ సంతాప సభ



సంతాప సభలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నందిపేట్

మండల జేఏసీ ఆధ్వర్యంలో హరితవిప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. ఆహార వృద్ధిలో భారత్ సమృద్ధి సాధించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తన పరిశోధనలతో మేలైన గోధుమ వరి వంగడాలను సృష్టించి ప్రపంచ ఆకలి తీర్చిన స్వామినాథన్ సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో జేఏసీ గంగన్న, సిలిండర్ లింగం, బాలగంగాధర్, దేవన్న, లక్కంపల్లి చిన్నయ్య, మారంపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌నగర్ గ్రామంలో గడపగడపకు ధర్మసమాజ్ పార్టీ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్‌నగర్ గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీని పరిచయం చేస్తూ గడప గడపకు శనివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి, భీంగల్ మండల అధ్యక్షులు గుర్రపు రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో తొంభై శాతం ఉన్న బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీల రాజ్య స్థాపనే లక్ష్యంగా డాక్టర్ విశారధన్ మహరాజ్ స్థాపించిన ధర్మసమాజ్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు పరిచయం చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అగ్రకుల పార్టీలను పక్కన పెట్టి బడుగు బలహీన వర్గాలుగా పిలవబడుతున్న వారి స్వరాజ్య స్థాపన కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. విశారధన్ మహరాజ్ పది వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి స్థాపించిన ధర్మ సమాజ్ పార్టీకి ఒక నోటు-ఒక ఓటు వేయాలని పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షులు కైలాష్, చౌట్‌పల్లి బాబురావు, స్థానిక గ్రామ కార్యకర్తలు సాగర్, శ్రీశైలం, శివకుమార్, సాగర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్‌పై అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన

నవతెలంగాణ-రెంజల్

ప్రీ స్కూల్‌పై అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు సెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను ప్రతి నెల 5వ తేదీలోపు వారి ఎత్తు బరువులను కలిసి వారికి పౌష్టికాహారమైన పాలు, గుడ్లు, బాలామృతం లాంటివి అందించాలన్నారు. గర్భిణీ బాలింత మహిళలు అంగన్వాడి కేంద్రంలోని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్న వారికి మాత్రమే టిఫిన్ బాక్స్‌లో పంపించాలని ఆమె సూచించారు. అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం అదనంగా బీఎల్ఓ బాధ్యతలను అప్పగించడం, దాంతోపాటు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రీ స్కూల్‌పై చిన్నారుల తల్లిదండ్రుల అవగాహన కల్పించి కేంద్రానికి సక్రమంగా వచ్చేలా చూడాలన్నారు. గర్భిణీ బాలింత మహిళలకు వేడివేడి అన్నంతో పాటు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే వారి ఇంటి పెరట్లో ఆకుకూరలు పండించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్

కొనసాగుతున్న టీడీపీ రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-బోధన్‌టౌన్



రిలే దీక్షలలో పాల్గొన్న నాయకులు

బోధన్ పట్టణంలో శనివారం సైతం తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏపీలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నామన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షల్లో బోధన్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ నిజామాబాద్ రూరల్ జోన్ జట్ల ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిజామాబాద్ రూరల్ జోన్ (డిచ్‌పల్లి, మోపాల్, మాక్లూర్ మండలాలు) కబడ్డీ, ఖోఖో అండర్-14, 17 బాల బాలికల జట్ల ఎంపికను శనివారం మండల విద్యాధికారి రాజ గంగారం ప్రారంభించి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. అక్టోబర్ 3న బాల్కొండ పాఠశాల క్రీడా మైదానంలో జరిగే జిల్లా స్థాయిలో నిజామాబాద్ రూరల్ జట్టు ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలని, చదువుతోపాటు క్రీడలలో తప్పనిసరి పాల్గొనాలని సూచించారు. మిట్టపల్లి పాఠశాల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సర్పంచ్ తెలు గణేష్ పాల్గొని మాట్లాడుతూ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టీ విద్యాసాగర్‌రెడ్డి, పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మాసిపెద్ది శ్రీనివాస్, టిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి నరేష్ చంద్ర, ఉప సర్పంచ్ తంగళ్ళ కిషన్, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ క్యాషియర్ గోపు రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేందర్, సత్య ప్రకాష్, బాల్‌రాజ్, శ్రీకాంత్, శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్, ప్రసాద్, నల్లూరి లత, జోష్న, సాయికుమార్, రంజిత్, శ్రీకాంత్, సాయిలు లక్పతి, వినోద్, మాధురి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం